The smoke creeps, and crawls craftily into the cores and niches of my modern brain, builds a whole metropolis of hypnotism;

నా ఊహ ఒక కుటీరంలా నేనక్కడ సరస్సులో తేలే చందమామను పట్టుకోడానికి వల విసిరేసి కూర్చొ ఉన్న జాలరిగా ఆ సరస్సులో నీళ్ళు నేను కలల్లో చూచిన ఉషఃకాంతుల్లా

శాఖలనుంచి ఆకులు పుట్టుకొచ్చినట్లు నా శ్వాస తగిలితే శబ్దాలకు కాళ్ళొస్తాయి నా స్పర్శసోకితే వీణల్లో వేణువుల్లో మృదంగాల్లో నిదురించే అప్స రసల దేశాలు మేలుకుంటాయి అంతర్లోకాల్లోకి గుంపులు గుంపులుగా అవతరించి పూలపండుగలు చేసుకుంటాయి ఏవో అనిర్వచనీయమైన బాధల అందాలు అడవులై అల్లకుంటాయి ఆ అడవుల్లో పడి ఉన్న శిలకూడా ఒక కలగంటున్న ప్రాణే

నా శరీరం నా యుగీన తర్కానికి ఖైదీ అయ్ నేను నాస్మృతియాన సుఖాలన్నీ కోల్పోయాను కానీ నాలోఉన్న జంతువు సృష్టి పరంపరల తర్కాన్ని సమస్తమూ వాసనలుచేసి మోసుకొని వస్తుంది, గర్భంనుంచి గర్భానికి నేను చేశే అనంతప్రయా ణంలో

నేను ఘనీభవిస్తే ఒక నామరూపాత్మక దేహం నేను ద్రవీభవిస్తే ఒక జ్ఞాపకాల ప్రవాహం: నేనున్న చోట ఇప్పుడు లేను ఎప్పుడూలేను

చిల్లర దేవతలు సిద్ధాంతాలు చెపుతారు నేను మధువందిస్తాను రండి నాతోకలిసి — నేనిచ్చే మధువు సేవించండి, దేవతల్లా ఆకాశంలో తిరగండి

Somewhere in the yonder depths of the sky a solitary cloud floats, looks like a silver island where colonies of green parrots migrate....there my fancy perches, like a cottage and I like a lost fisherman sitting by a lake with my net thrown in it, to capture the moon floating in its waters; the waters of the lake resembling the light of dawn, seen by me in dreams.
Like fresh leaves from mere branches, at the touch of my breath, words acquire feet, and countries and countries of nymphs and mermaids sleeping in sitars, flutes and mridangs wake up and descend into the subconscious world thronging to celebrate festivals of springs. Some beauties of inexplicable pains spread like dense massive forests;
In those forests, even a stone is a dreaming object.
My corporeal being caught as prisoner in the reason of my age, I lost all pleasures of air-travel that the craft of my memory confers on me. But my animal converting all the reasoning of generations of creation into intuition carries the golden load with me in my endless journey from womb to womb.

If I am solidified, I am a physical body with a form and a name, if I am liquified I am a flow of memories,
I am not present where I was, and I am never.
The sundry gods give you theories, I give you wine—come join me and be drunk with the wine that I offer and wander in the sky like winged gods

పద్యం 7

పొలికేకలు పోగుచేసుకుంటూ వచ్చే హోరు గాలి చేతుల్నించి తప్పించుకుందామని పుస్తకాల అడవుల్లోకి పారిపోయాను అక్కడ కుప్పలు కుప్పలుగా రాలిపడి ఉన్న ఆకుల్లో తల పోగొట్టు కున్నాను ఇప్పుడు పరుగెత్తే ప్రవాహం కూడా నా నీడని దోచుకు పోవాలని చూస్తోంది

ఓ ప్రశాంత పొలాల్లారా ఓ దిశాంత శాద్వ లాల్లారా మీ చూపుల సంగీతంలో పడుకుంటాను శాంతికోసం–నా అంతర్లోకచిత్రాల రంగులు నెమరు వేసుకుంటాను

సృజనాత్మక కళలుచిందే రంగులు నింపిన గిన్నెలు పువ్వులు; జీవన కాంతులు చిమ్ముతూ నడిచే శమ్మెలు మనుషులు–సృష్టిఅంతా ఒక పువ్వు ఐ నా అంతరాళపు వెండి జలాల్లో రెక్కలు విచ్చుతోంది, పురాతన సువాసనలు పుక్కిలిస్తోంది

మదిలోకి ఆకుల జనాభాల్ని తీసుకొస్తున్నాయి కొమ్మలు కొమ్మల్లో పాటలు పండి వేలాడు తున్నాయి గుత్తులుగుత్తులుగా

నేను ఆనందం మీద వెల్లకిలా పడుకో ఉన్నాను సృష్టిలో ఏవీ నిశ్చలంగాలేవు శిశువులు చెట్లు కొండలు

Poem 7

I fled away into the forests of books escaping from the clutches of howling winds
that came gathering wild shouts of raw humanity from towns and cities.
I lost my head in the leaves that they dropped in heaps and heaps all around.
Now, even the flood that is flowing away wants to rob me of my shadow.

O fields of peace
O green turfs of horizons—
I would lie down to rest in the music of your tranquilizing looks, ruminating the dawns of my inner worlds.

Flowers are cups, filled with colours of creative pulse—
Men are walking candleabras throwing living lustre of the span of human journey—
All creation, turns into a flower and opens its petals in the silvery waters of my consciousness
It exudes the most pre-historic smells.
Branches enter my heart bringing a whole population of leaves inside—
bunches and bunches of song hang, ripe like fruits. And I wallow myself in perfect bliss.
In creation nothing is still—
All move and float like angelic forms; the children, the trees, the hills, the pastures, the cows, and the sheep, whole herds and flocks of them:

పచ్చికబయళ్ళు గోపురాలు గొర్రెల మందలు అన్నీ కదులుతున్నాయి తేలుతున్నాయి ద్వైవీయ రూపాల్లా పిల్లనగ్రోవి రంధ్రాల్లోకి పోతున్నాయి పాటలుగా మారి వస్తున్నాయి కాలపు అనంతత్వాన్ని గానంచేస్తూ

అన్ని వైపులు ఒక్కసారి పట్టుకుందామని• అన్ని అపరిచిత పరిచిత వస్తువుల రూపు రేఖల్ని విడదీసి పోగులు పెడుతోంది కన్ను; మళ్ళీ ఆ రేఖల్ని మరో విన్యాసంలో కలిపి నూతన రూపాలు సృష్టించి మరో విచిత్ర జగత్తునే మేల్కొల్పుతూ ఉంది ప్రతి దృశ్యమాన వస్తువునూ అంతఃప్రపంచ రహస్య భాషగా తర్జుమా చేస్తోంది జీవజాలపు స్పందన లన్నిటనీ స్వరాలుగా అక్షరాలుగా అణువులుగా మార్చి గాలిలోకి విడుదల చేస్తోంది నా చేతనాంతరాల్లో శ్వాసపీల్చే ప్రపంచాల జనాభాలో ఒక ప్రగాఢ సంభాషణ పరుచుకుంటోంది

వంకర టింకర్లుగా ఎరుగుతున్న సీతాకోకచిలుక శూన్యంలో గీతలు గీచి నా జాగృతి లోకాలకు రంగురంగుల సరిహద్దులు నిర్మించింది

They enter the round holes of the flute and flow out as rare melodies of continuing time.

The eye is dismembering the lines and strokes of all known and unknown objeets, trying to hold all dimensions at once.

And again in another pattern regrouping them, to create new forms and wake up a new world of wonderment. It is translating every visible thing into the secret code language of the mysterious sub-world;

It is transforming the inarticulate voices of all pulsating life into melodies, into syllables and molecules and releasing them into wind.

A great dialogue was spreading among the vast populations of the inner worlds that inhabit my consciousness.

The butterfly,romping about in the void drawing zig zag coloured lines, raised bounderies to the worlds of my wakefulness.

పద్యం 8

నాలో నిద్రిస్తున్న రహస్యకళల్ని అప్పుడప్పుడూ నిద్రలేపుతుంటా ఒక పువ్వు ఊదా నీడలో నుల్చుని ఒక స్వరాన్ని మేల్కొల్పుతాను ఒక సముద్రపు వీరతరంగం ముందు కూర్చుని ఒక మారుత శకలాన్ని గాలి వానగా మలుస్తాను రోజుకో రేఖ కలుపుకుని బలిసే చందమామను అనుకుని ఒక వెన్నెల దేవతావాహన చేస్తాను నా ఆత్మ వెండితనం చెట్ల ఆకుల్ని కలల జలాల్లో ముంచి తేలుస్తుంది-నే నెక్కడనుల్చొని ఉన్నానో నాకే తెలీదు ఎందుకంటే నా స్మృతుల పాదాలు అవ్యక్త భూతకాల ధూమ్రస్థలాల్లో తేలుతున్నాయి

గాలిలో ఉన్న పక్షులన్ని కలిసినా నా పాటతో పోటీ పడలేవు నా పాట ఆర్కిటిక్ సముద్ర కన్య నా కంఠ సీమల్లో చెక్కిన శిల్పం-నాది దేశద్రిమ్మరి పాట-ఎన్నో జిహ్వాలమీద దేశాలమీద ప్రజలమీద దొర్లి వస్తూ పోగు చేసుకున్న పాట అది-ఏ నదిలో నీరయినా తాగుతూ ఏ సీమ గాలయినా పీలుస్తూ వ్యాకరణాన్ని తొక్కుతూ మధుర స్వరాలు ఏరుకుంటూ వచ్చిన పాట

నా పాటకు మాటల్లేవు మధురిమే ఉంది నా లేని మాటల లేతనీడల్లో నక్షత్రాలు సేద తీర్చుకుంటాయి

Poem 8

I wake up now and then, mystic crescents of the dark worlds slumbering in my blood.
I remember standing in the pink shade of a flower and rousing a melody.
I sit before the heroic wave of a sea, aud sculpture a chunk of wind into a storm.
I lean against a moon who grows adding one crescent each day to its self and invoke the angel of moon light.
The silver of my soul drowns the leafy branches in waters of dreams;
I donot know where I stand, because the feet of memory float in the mazes of undecipherable past.

Even all the birds in the air combined, cannot compete with my song, grafted in my throat by the mermaid of Arctic seas.
My song, the nomadic song of the stock, has no words but only melodies; gathered rolling over tongues and countries and peoples-Drinking in any river, breathing the air of every land Crushing grammer but picking up rhymes.
My song has no words but music; In the childlike shadows of my wordless words, the stars of the sky come to rest.
The agitations of countries and nations donot step in here,
But only soft and fluffy red wolves, children like supple dough of silver, birds which dye their feathers in the crimson of sunsets—

అక్కడ దేశాల జాతుల కోలాహాలం అడుగుపెట్టదు
మృదువైన ఎర్రటి తో డేళ్ళూ వెండి ముద్దల్లాంటి
శిశువులూ సంధ్యల్లో రెక్కలకు కావి రంగులద్దుకునే
పక్షుల కుటుంబాలూ సంచరిస్తుంటాయి పువ్వుల్లాంటి
ఋతువులు కొండల నడుములకు ఎండలు పూస్తాయి

నా మాటలు తిన్న వాళ్ళు దేశాన్ని చెరుకులా
నములుతున్నారు ప్రతిభాద్వీపకల్పాలుగా అందమైన
గడ్డాలు పెంచుకుంటున్నారు నేనేమో దేశ కాలాలు
విడుదల చేసిన పాటనై మాట నుంచి విడుదలైన
గొంతునై గొంతునుంచి జారిపోయిన స్మృతినై
దిగంతాల్లోకి కలిసిపోదామని కలలు కంటున్నాను–
నక్షత్రాలకు పేర్లు పెట్టి ఆకాశం నుంచి పీకి పురాణా
ల్లోకి ఎక్కించిన వాళ్ళకు తెలీదు ఒక కలలోకి
యాత్ర చేసే ఆత్మకు శబ్దం ఒక గోల పుస్తకం ఒక
కాగితం అని

నా కల పూర్తిగాక ముందే సూర్యుడు అస్త
మిస్తుంటే ఒక రంగుల హిమ బిందువు రక్షించింది
నా అస్తమిస్తున్న ప్రాణాన్ని

wander about in the lands of those shadows. Gentle seasons paint golden sunshine to the waists of hills.

Those who gulped my words are munching the country like a piece of sugarcane. They have donned frizzy beards as the peninsulas of genius !

While I here, keep evolving, to change into a song, released from time and space; then into a voice, unchained from the word. And then into a memory, gliding out of the voice, to travel forever into the horizons.

Those who label names to stars and constellations, tear them from the sky and push them into pages of old scriptures, they cannot realise that to the soul which is on a journey into a dream, the word is a noise and the book is just paper.

As the sun was setting even before my dream had ended,
A tiny dew drop saved my setting life.

పద్యం 9

ప్రొద్దున్నే స్నానమాడి ఒక తామరపువ్వు సరస్సునంతా స్మృతులతో పరిమళ భరితం చేసింది దానికి మూర్ఛపోయి చంద్రుడు అందులో పడి కరిగి పోయాడు

ఆ మత్తులో సరస్సు రాత్రంతా నక్షత్రాల కలలు కంటూ ఉండి పోయింది చంద్రుడ్ని బాల్చిలో పట్టు కుందామని రాత్రి నేను సరస్సుకు పోతే దాని గాఢ సమాధి చూచి భగ్నం చెయ్యడానికి మనసొప్ప లేదు

నక్షత్రాలతో తామర మొగ్గలతో కలల్ని అలంక రించుకున్న ద్రష్టగా సాక్షాత్కరించింది ఆ సరస్సు

వేళ్ళలో నుంచి ఎవడో వేణువులు తీస్తున్నాడు స్వరాలు చంద్రికల్లో పొర్లాడుతున్నాయి నా రక్త రేణువుల మీద-వెన్నెల ఇంద్రజాలంలో వస్తువులు ఎలా మారిపోతాయో సౌందర్య పరివేషాలుధరించు కుని అని చూస్తూ నిల్చున్నా కనురెప్పలు వెన్నెట్లో నాని ఉబ్బి బరువెక్కాయి

నే నెప్పుడూ ఒక రాగానికి మేళవించిన తీగెనని తెలుసుకున్నా-నా స్మృతుల బాలతృణాలతో మధుర సమాసాలు అల్లేదీ అజ్ఞాత దిగంతాల్లో జన్మవృత్తాంతం కోల్పోయినదీ అయిన ఒకానొక రాగానికి మేళ వించిన తీగెనని తెలుసుకున్నా

Poem 9

Early in the morning a lotus flower had a bath in the lake, and filled the waters with its perfume of memories,

The moon swooned upon the waters and melted away.

Drunk with the experience, the lake was dreaming dreams of stars the whole night—

When I went to the lake to catch the moon into my bucket, I did not have the heart to disturb it from its reverie—

The lake appeared like a great visionary who made his dreams out of stars and lotus buds.

Someone was drawing out flutes from his fingers, the notes were rolling upon the moonlight on the sands of my blood,

I stood, looking with wonder how in the mesmerism of moon, things change wearing halos of angelic beauty—

My eyelids soaked in moonshine swelled and became heavy,

I realised then that I am a being always tuned to a melody, which turns phrases out of reads of memories, whose origins are lost in unknown horizons.

పద్యం 10

కొమ్మలో పక్షి కూస్తే నాదైనిక వ్యవహారాలన్నీ ఒక్కక్షణం ఆపి శ్రద్ధగా వింటాను నా కవితా ఋతువుల్లో నా జిహ్వ ఒక పూచిన శాఖలా బరువెక్కి ఎన్ని శబ్దాలు పూస్తుందో దానికే తెలుసు ఆ శాఖ ఎలా నా శరీరకణాల్లోకి ప్రవేశించి వ్యాపిస్తుందో దానికే తెలుసు

ఇవాళ నా నోట్లో వాగ్దేవత ఒక పిప్పరమింటులా నిలిచింది ఒక పద్యం రాద్దామని ఉపమానాలు ఉత్ప్రేక్షలు అతిశయోక్తులు ఇంకా ఇతర కవిత్వపు పనిముట్లు ఎన్నో అన్నీ శుభ్రంగా సబ్బుతో కడిగి టేబిలు మీద పెట్టాను అవి నా సనాతన రక్త సరోవరాల్లో నుంచి అప్పుడే వెలువడిన జలకన్యల్లా తళతళలాడుతున్నాయి — నా గొంతులో పూల కొమ్మలు నిమ్మగుత్తులు ఊగిసలాడుతున్నాయి ఊహా పవనాల్లో

నెచ్చెలి దేహంలో మోహంతో ఉరికే రక్తం గదిలో కొంటె సంధ్యలు కాస్తోంది

ఇంతలో రోడ్డులో గాలివాన కిటికీలోంచి వచ్చి అన్నిటినీ ఎగరగొట్టేసింది గదినిండా గాయాలు చల్లి వెళ్ళిపోయింది

Peom 10

When a bird sings in the branch
I inturrupt my daily routine for a moment and
listen with great attention.

That bird alone knows, in my seasons of poetry
how many glorious words my lips blossomed like
a branch that ingresses into the chromozomes of
the cells of my being—
Today on my tongue stands the angel of sound
like a peppermint,
With bubbling enthusiasm to make a poem, I
washed with soap and polished my similies,
metaphors, hyperboles and other tools of my
craft,
Then laid them out on the table, where they
looked like nymphs that came out freshly from
pools of my prehistoric blood,
In my throat, branches of flowers, bunches of
lemons were swinging in the breezes of wild
fancy,
Blood leaping with love in the veins of my be-
loved was blooming impish evenings in the
room. When, all of a sudden
The storm on the road came in through the
window and blew off all my poetic wares
And disappeared bruising the room.

The song which bathed in sorrow, its naked
body was still wet with tears, the paper which

శోకంలో స్నానమాడి వచ్చిన గీతిక నగ్నశరీరం ఇంకా అశ్రువులతో తడిసే ఉంది పొందవలసిన కాంతి లోకాల్ని పోగొట్టుకున్న కౌగితం బావురు మంది నన్ను చూచి

ఏన్నో ఋతువులు గాలికి కొట్టుకుపోయినప్పటికీ ఒక చైత్రమాసపు జ్ఞాపకం ఇంకా నా శిథిల శాఖల్లో చిక్కుకునే ఉంది

రాత్రంతా నాలో అగ్ని పర్వతాల కపాలాలు బ్రద్దలై ఏవో కాంతిగుంపులు పరుగులెత్తినట్లు చంద్ర మండలాలు వెండికంచాల్లా దొర్లుతూనే ఉన్నాయి కౌగితాల మైదానాల్లోకి పుస్తకాల లోయల్లోకి

పాలబాట ఆకాశమండలపు ఇరుసులా కిర్రునతిరిగి భళ్ళున తెల్లవారింది రోడ్డులో ఏదో ఒక భావపు తునక నములుకుంటూ పోతున్నాడు ఎవడో ఆవారా

నిన్నంతా ఆకాశాన్ని వేధించిన తుఫానుకు ఆ కరిగిపోతున్న చంద్రుడు ఒక ఫులుస్టాపు !

lost the aspired worlds of light, wept looking at me.

Though many seasons of mine were blown off in the wind,

One little piece of memory of Chaitra still lies caught in my ravaged branches.

The whole night, in me, the skulls of volcanos exploded and some multitudes of light rushed out, circles of moons like silver plates were tumbling down into the plains of papers and into the volumes of my books.

Like an axel of the wheel of sky

The milky-way creaked and turned; at once it was morning;

On the road outside, a vagabond was walking along, chewing a piece of thought.

To the storm that continuously harassed the skies the whole of yesterday, that transparent moon is a full-stop

పద్యం 11

గదిలో వత్తి అంటించడం గదిలో వస్తువులకు నీడ లివ్వడమే-పుట్టిన పద్యం గుండెకు ఒకవైపే ఎండకాస్తుంది

నా శయ్యలో రాత్రి జసచేశింది-తన తామస పరిమళాలూ తన నక్షత్ర కాంతుల మర్మరధ్వనులూ తన సమస్త మార్మిక జగత్తులూ అలంకరించుకుని వచ్చి నా బాహువుల్లో ఒదుక్కుంది, ''మబ్బుల అడ్రసు ఆకాశం, నా అడ్రసు నీ హృదయం,'' అని చెవిలో ఊదింది ఆ మెళిరోజాలు రోజాలు పూచాయి నా అన్ని ఇంద్రియాల్లోనూ

నా దంతాలతో రాత్రి కండల సౌకుమార్యాన్ని హాయిగా నములుకుంటున్నాను రాత్రిని మధువుతో తడిపి అంగుళులతో పిసుకుతున్నా నా నిద్రకూ నా స్వప్నలోక ప్రయాణానికీ సరిపడే ఆకారం ఇద్దామని. జలకన్యలు వనకన్యలు గంధర్వకన్యలు క్రీడించే రెక్కల జగత్తుల్లోకి పోదామని-

పూలగుంపులు చేసిన తిరుగుబాటులో హత్య చేయబడిన ఆత్మలు నా అర్థనిమీలితచేతన పాడే గీతికలో కలిసి నా పెదవుల మీదినుంచి పొర్లిపోయి ప్రవహిస్తున్నాయి నా కలల్లో మామిడి పళ్ళుమిఠ్ఠమి చందమామల్లా వ్రేలాడుతున్నాయి దైనిక తుఫానుల్లో నలిగిన నా ఆకుల గాయాల్ని కడిగి కట్లు కడుతున్నాయి నాసిళిథ స్వప్నాలు-

Peom 11

Lighting the wick in the room,is giving shadows to the objects of the room. A poem born gives sun to one side of the heart only.
Night camped in my bed with all its dark perfumes. the murmurring sounds of rays of stars, and with all the worlds of sensuous mystery nuzzled into my arms, whispering in my ear: 'the address of the clouds is the sky, my address is your heart'—
Her dark aromatic hair quarried coconut groves into all my senses.

I chewed, cozily, the tender muscles of night between my teeth: wetting the night with liquor, kneading it with my fingers to give it a shape suitable to my sleep and my journey into the world of my fairylands of mermaids, nymphs, imps, angels into a winged world;
Souls assasinated in the revolt of flowers were melting in multitudes in my song,hummed by my half-awake, half-asleep under-world and overflowing my lips. Bunches of mango fruits were hanging in my dreams like moons of Ashtami—
My midnight dreams were washing the wounds of my leaves bruised in my day's storms.

Idle breeze, the crusader among flowers, will learn the art of melody only when it is trapped in the wild bushes of bamboos,
Only when the strings of life are touched that life begins to trickle out truths;

పూలల్లో నైతిక దండయాత్రలు చేసే సోమరి గాలి వెదురు పొదల్లో చిక్కుకున్నప్పుడే రాగాలు తీసే విద్య నేర్చుకుంటుంది జీవితపు తీగెలు స్పృశిస్తేనే గదా అది తత్వాలొలుకుతుంది

ఎన్ని వెన్నెల రాత్రులలో కలిసి చేసిన గాయాల్ని ఒక్క చందమామ మాన్పుతుందని నా నమ్మకం; అందుకే ఈ చెలరేగే గాలివానల గాలికి గగనంలో నుంచి ఆ చందమామ ఎక్కడ ఎగిరిపోతుందో అని నా భయం

దినం తర్కిస్తుంది రాత్రి కలలు కంటుంది; ఒక్క రాత్రిలో వసంతం పోయి గ్రీష్మం వచ్చి కేశాలన్ని ఎండలో మునిగిపోయాయి

వెన్నెట్లో తిరుగుతున్న మేఘనౌక చంద్రదీవికి తగిలి పగిలిపోయింది నా దుఃఖాల్ని నా ప్రేమల్ని అన్నిటినీ కవర్లో పెట్టి పోస్టులో వేసి వచ్చాను

I believe, that the wounds made by many moonlit nights are healed by one moon; that is why
I fear, what would one do if the moon is blown off from the sky by the raging gales of the day?
Day argues, night dreams. In one night the spring flew away and summer arrived, drowning all the hair in the sun—

That cloud boat, which was cruising in the moonlight, crashed against the island of moon and wrecked,

All my sorrows and all my affections, I placed in an envelope and dropped them in a post-box and returned.

పద్యం 12

నేను ఒక పాట మీద సవారీ చేస్తూ మీ రాత్రుల తీగెల మీద నా స్వరాలు మీటుతుంటాను నేను మరణిస్తే నా కలల్ని మీ కన్నుల్లోకి అతికించు కుంటారు గదా అని-అది తైలంకాదు నా రక్తమే మీ దీపం ఇచ్చే కాంతి-దేని సహాయంతో మీ పుస్తకాల్లో అర్థాలు వికసిస్తాయో-

నా పేజీ మీద ఒక సముద్రం పెడతా దాని మీద ఒక పడవ పెడతా దాని మీద ఒక తుఫాను ఊదుతా అది పద్యమై ఏ తీరాలకు కొట్టుకు పోతుందో చూస్తా...యుగీన శిలల్లో శిలువ వేయ బడిన ప్రాణాల అస్థిపంజరాలున్న ఏ కాలపు తీర రేఖ తాకుతుందో అని చూస్తా

పేజీలను పుష్టికరమైన నా కలల ఆహారం వేసి పోషిస్తా. ఈ కఠోర కార్యాలకోసం వాటి కండలు పెంచుతా

నా తలపుల గుంపులు పిలపిల వాలుతున్నాయి కాగితాల కిటికీల్లో, పాతరాతి యుగపు శైశవ ప్రపం చానికి చెందిన బ్రహ్మాండమైన రూపాలను తమ చిన్న రెక్కల మీద మోసుకుంటూ వచ్చి-సాయంకాల ఆకాశం ఈ శిథిల ప్రపంచపు శరీరం మీద చింకి పేలికలా రాలింది సంధ్య పరుగెత్తే కాలువల ఒడిలో తల దాచుకుంది

Poem 12

Riding over a song, I play my notes on the strings of your nights; so that after me you may graft my dreams into your eyes.
It is not oil, it is my blood that your lamp gives as light under which your books blossom meanings.

On my page I place an ocean, on that ocean I place a boat, and then I blow a storm over the scene and see becoming a poem to what shores it will be washed off. Does it touch the coast-line of time where the skeletons of life lie crucified in the geological rocks?
I feed the pages with nutritious dreams and grow their muscles to face dreadful adventures.

Into the windows of my paper, flocks of thoughts flew in to perch, carrying on their tiny wings the massive shapes of the young paleolithic world. The evening sky fell like a tattered rag on ruins of the world—
Evening has hidden its face in the lap of the streams.

A beauty was bathing in the mirror, feathures of some inarticulate lines were hovering over her lips,
And I was tuning my poems, desiring to bathe in that heart,
Each soul is a melody, if we can hear.

ఒక సౌందర్యమూర్తి అద్దంలో మునిగి స్నానం చేస్తోంది ఏవో వాక్యాల రెక్కలు తన పెదవుల మీద తేనెటీగల్లా ఎగురుతూ ఉండగా... వెనక నేను నా కవిత్వం మీటుతున్నా ఆ హృదయంలో దిగి స్నానం చేద్దామని-ప్రతి ఆత్మా ఒక రాగమే మనం వినాలే గానీ!

పక్షుల రెక్కల్ని పద్యాల పాదాల్ని వాద్యాల కళేబరాల్ని గోర్నికా అవయవాల్ని గోడలకి తగిలించి ఒక ఊహాయాన దుకాణం తెరుద్దామని ఉంది

నేను నా నక్షత్రలోకాల్లో ఉన్న గృహానికి వెళ్ళి పోతా నా నివాసాన్ని ఆకాశానికి మారుద్దామనే ఇవాళ నా ప్రయత్నం

I want to open a workshop of the flying craft of imagination, of phantasy, arranging on the walls the wings of birds, the lines of poems, the skeletons of musical instruments, the limbs of Guernica and so many others;

I shall go back to my home in the worlds of stars, Today my effort is only to change my residence from the earth to the sky.

పద్యం 13

సాయంకాలం పూట కొంచెం పాట కొంచెం చీకటి కొంచెం మధువు కొంచెం నిరీక్ష కావాలి లేక పోతే అది ఒక ఆకు రాలిన క్షణం అవుతుంది

ఒక పుష్పం వికసించిందని పిలుపు వస్తే వెళ్ళి దర్శనం చేసుకున్నాను సూర్యోదయంలా ఉంది చేతులు జోడించాను నాకు తెలీకుండానే ఎవడో తన గొంతు కోకిలలకు జన్మ స్థానమైన వాడు గొంతెత్తి పాడుతున్నాడు

వాజులో ఒక రెమ్మ నానుకుని విలాసంగా వెనక్కి వంగి నులుచున్న గులాబీ ఎలా ఉందంటే పంచమ స్వరానికి గొంతెత్తడానికి ఆకాశం వైపు ముఖ రేఖ యెత్తిన గీతికలా ఉంది ఆ తరుణంలో దాని ఒక్కో రెక్కకు వందేసి వ్యాఖ్యానాలు చెప్ప వచ్చును-మనస్సు ఈ మెలిక సంతరించుకున్న వేళలో సంధ్యామహత్తు సాక్షాత్కరిస్తుంది అప్పుడు తెలుస్తుంది జలపాతం నీటి అథఃపతనం కాదనీ కన్నీరు దుఃఖానికి సంకేతం కాదనీ-పశ్చిమాన పూచిన తార ఆకాశ నీలిమకు చెల్లెలనిపిస్తుంది

ఆకాశపు నీలి చూపులకు నిలువలేని గాజు జీవినీ ఏ ఖహాళుముఖీన రంగుల దారుల్లోనో ఆత్మ పోగొట్టు

Poem 13

At evening—a little bit of music a little bit of darkness a little bit of wine a little bit of waiting a little tension are all essential, otherwise it is a leafless moment.

Call came—that a flower blossomed I visited the flower it was a sunrise I folded my hands unawares and submitted myself to its radiance.
Someone, whose voice was the birthplace of cuckoos was singing aloud.

The rose which was leaning elegantly, on a leaf of a stalk in a vase was like melody which turned its profile heavenward for uttering the note of pancham; in that moment, each one of its petals is pregnant with secrets worth a hundred commentaries,
It is now when time confers this aesthetic twist on the mind that the whole grandeur of the evening appears in its pristine nakedness before you. Then it dawns on consciousness that the waterfall is not the downfall of water,
And that a tear is not the symbol of sorrow.
You feel that the star which bloomed in the leaves of the west, is the sister of the blue of the sky.

I am a soul made of glass, who cannot bear the blue gaze of the sky—

కున్నాను సౌందర్యానుభూతి కండలోకి గుచ్చిన కత్తిలా ఉంటుంది ఒక్కోసారి పెద్దకండే చీల్చివేసి నట్లుంటుంది సుఖదుఃఖాల హద్దులు రద్దయిపోయిన ఆ అనుభూతిలో నాకు సౌందర్య భరిత బాధలతో చావు దగ్గరకు వస్తుంది

నిజంగా ఆ సాయంకాలం మరో పువ్వు అస్తమించింది-

I lost myself in some labyrinths of multi dimensional hues; the ravishing feeling of beauty is like a knife plunged into my flesh, sometimes like tearing away a big chunk of it—

In that experience when the boundries between happiness and sorrow vanish, I am filled with the most beautiful orgy of torture and death approaches me—

Infact that evening another flower had set—

పద్యం 14

ఓ దీపమా నీవు రాత్రి రాకకూ దానితోపాటు వచ్చే నెచ్చెలి అనే తేనె వాకకూ నా జీవతాళ్ల పరిమళ శ్వాసకూ చిహ్నానివి అందుకే నా హృదయం నిన్ను ఆరాధిస్తుంది నీవు రాత్రి వైతాళికుడివి ప్రణయ రహస్యోపనిషత్ గాయకుడివి; నిన్ను సమాగమం కోసమే చేశాడు సృష్టికర్త
నీ మసక మసక నీడల్లో ఒక్క చిరునవ్వే ఒళ్ళంతా మత్తెక్కిస్తుంది కొన్ని కన్నుల్లో గారడీ మెరుస్తుంది నక్షత్రాల్లో నుంచి పాటలు రాలుతాయి-చేపల్లా చెరలాడే రెండు కన్నులు చన్నుల వైభాగాన అలంకరించుకున్న చిన్నది ప్రపంచ చక్రమంతా తిరిగే ఇరుసులా కనిపిస్తుంది లలీక్ గ్లాసులో లాస్యం చేస్తున్న ద్రాక్షారస మేనక తన తనూ రేఖ మీద చూపే ఒంపులూ సొంపులూ నా దేహంలో బందీగా ఉన్న రక్తం ఆతురతగా చూస్తుంది నక్షత్రాలన్నీ దిగి వచ్చి నా చేతనలో నిశ్చలసరోవర జలాల మీద వాలి నిద్రిస్తాయి

నేనూ ఆకాశంలో మెరిసే సప్తర్షుల దగ్గర సెలవు తీసుకుని ఆఖరి బొట్టు కూడా అదృశ్యమైపోయిన సీసాలోకి ద్రవమై ప్రవహించిపోతాను

లలీక్ :- గ్లాసులూ వాజులూ మొదలైన వస్తువుల్ని గొప్ప కళాఖండాలుగా తయారు చేసే చాలా పాత గాజు పరిశ్రమ. ఫ్రాన్సులో

Poem 14

Lamp you are the symbol of the arrival of night and with it the arrival of my beloved, the scented breath of my living time—That is why my heart worships you. You are the heralder of night, you are the singer of the upanishat of love; creator made you only for unions.

In your hazy shadows, a little smile intoxicates a whole body, in some eyes magic shimmers, songs drop from the stars—
That maiden, who decked herself above her breasts with two flirtatious eyes, resemlıng fishes, appears like the very axel on which the entire wheel of the world revolves—

The blood lying imprisoned in my body stares on with rapacious eyes, all the artistic curvatures displayed on the aesthetics of her body by the Menaka of wine waltzing in the Lalique glass,–
All the stars descend from the sky and sleep lying over the still waters of the lake of my consciousness.

I too, take leave of the seven sages shining in the sky and, become liquour and flow into the bottle emptied of even the last drop

పద్యం 15

ఒక్కో రాగం ఒక్కో ఋతువుకూ ఒక్కో సంధ్యకూ అతికినట్లుగా మరో రాగం అతకదు— హిందోళ షహానాయీకి అతికినట్లు శంకరా సితారుకు అతికినట్లు మరోవాటికి అతకవు

ఎవడి పెదవుల నుంచో ఒక సాయంకాలం షహానాయీలు పిండుతోంది నా గుండె తీగెల్ని తన రాగం కోసం మేళవించుకుంటోంది

కొన్ని సాయంకాలాలు నీ బ్రతుకు బరువునంతా తెచ్చి ఒక్కసారి నీ గుండె మీద మోపుతాయి అవి స్వరాల నిషాదమూ నరాల విషాదమూ కలిసిన ఒక అవ్యక్త మిశ్రమం అప్పుడు ఒక్కో లిప్త ఒక సంపూర్ణ జీవన రస లిప్త !

రాగము రంగు దిగులు బుగులుకున్న ఆ తరుణంలో అవన్ని పరస్పర రూపాంతరీకరణీయ వస్తువులే అన్న బోధ ఒకటి కలుగుతుంది

ఒక బరువైన క్షణం దాని రాగాన్ని దాని రంగును దాని రేఖను దాని వేదనను అదే ఎన్నుకుంటుంది మనిషి అసహాయుడై ఆ క్షణపు నిరంకుశత్వానికి లొంగి పోతాడు అప్పుడు రెండు కళ్ళలో నుంచీ గంగా యమునలు కారుతాయి

పద పోదాం జీవన తంత్రుల్ని సడలించి దాన్ని అవతల పెడదాం ఇవాళ ఒక ఆత్మ వెయ్యి బాల బాలికలుగా మారి విశాల శాద్వలాల అమలిన

Poem 15

One melody suits one season and one evening like no other—

Hindol wafts well on the Shehnai Shankara on the sitar as if they are made for each other

An evening was drawing shehnai's from the lips of someone tuning strings of my heart to its own melody.

Some evenings bring the entire weight of life on you chest—they are a mingling of melody and melancholy Then every syllable of time is one, fully slawked in the essence of life.

It is now we realize that poems, tints, melancholy and melody are ultimately all the same transmu able into each other.

The weight of the moment, chooses its own melody, its own line, its own colour and its own sentiment.

Man succumbs helplessly to the tyranny of the moment and from his two eyes flow—

The Ganges and the Jamuna.

Let us go then, loosen the strings of life and put it aside—

And transform each soul into a thousand boys and girls and free them to romp about on expansive green pastures, in pure joy.

హాయిలో పరుగులెత్తేలా చేద్దాం అన్ని కవితలూ చదువుదాం అన్ని కథలూ తిరిగేద్దాం మంచివీ చెడ్డవీ అన్నీ - సోమరితనపు తూలికాశయ్యలో కోమలంగా దొర్లిద్దాం అజంతా చిత్రరేఖల్లాంటి అవయవాల్ని-కాస్సేపు జీవితపు కోరల్లో నుంచి బయటికి వచ్చి మరచి పోయిన ఊపిర్ని మళ్ళీ పిలుద్దాం, కాస్సేపు జీవితంలో నుంచి నిజాల్ని ఖాళీ చేద్దాం శరణార్థుల్లా వర్తమానం నుంచి పారిపోదాం

We shall read all the poems and hear all the stories, the good and the bad—

In the idle bed of feathers we shall lazily roll our limbs, lines and curves resembling the Ajanta forms—

For a brief moment, let us come out of the sabre teeth of life, once again breathe the breath we forgot long ago.

For sometime, let us vacate all realities from the scourge of this putrid life and run away as fugitives from here and now

పద్యం 16

నేను అంతరాత్మ ముందు పద్మాసనం వేసుకుని కూర్చుని అరుస్తున్న నిశ్శబ్దాల గంధపు చెక్కలు ఆ హోమజ్వాలల్లో విసిరేస్తున్నా

నేను దేని మీద నా సచేతనశిల్పం చెక్కుతున్నానో ఆ శబ్దం నన్ను మృత్యువు నుంచి రక్షించుకోడానికి నేను లేపుతున్న అభ్రంకషదుర్గం నన్ను అది నా దేశకాల నిరవధికత్వంలోకి విసిరేస్తుంది ఫారోవా నిర్మించిన పిరమిడ్ వాడు వ్యర్థంగా మృత్యువుతో చేసుకున్న రాజీ

ఒకటి దురహంకారానికి స్మారకచిహ్నం రెండోది మానవతాజ్యోతిక శైలస్థానం ఒకటి పీడిత బానిసలు కట్టిన శిల మరొకటి ఋషి ఆత్మ నిర్మించిన కళ

నేను ప్రస్తరాలతో మనిషి పశుత్వానికి ఆనకట్టలు కడతాను వాడు పశుత్వంతో మనిషికి ఆనకట్టలు కడతాడు

సముద్రాలు సముద్రాలే ఇంకిపోయే జీవన గ్రీష్మంలో భూమిమీది ఫారోవాలు ఇంకిపోతాయి కానీ గడ్డిపోచసిరలో నివసించే ఒక రసార్ద్రజీవి హిమ బిందువు బ్రతికేఉంటుంది తన అజరామర చైతన్య కాంతులు విరజిమ్ముతూ

వాడికి తెలీదు అది కొండలమీద హృదయాన్ని జెండాలా పాతిన తపస్వి -

Poem 16

I sit in padmasan, before my conscience and throw into its mysterious flames, sandle wood, pieces of screaming silences.

The word, on which I sculpture the conscious art of my soul is my sky-scraping fortress which I raise as my defence against death which catapults me into my space-time continuum,

The pyramid which Pharoa built is a futile truce that he made with death, a weakling;

One, is a magnificient monument to vanity anp arrogance, the other just a drop of oil contributed to keep the light of humanity burning—

One is just a stone built by oppressed slaves another is art raised by ones own soul.

I build dams to the beastiality of man with books.

He builds dams with beastiality to man.

In the scorching summer of life, oceans them selves evaporate

The pharoas of the earth also vanish

But the humblest being, the dew drop that resides in the blades of grass lives on scattering brilliant hues of its immortal consciousness around.

The Pharao does not know that the sage in nature has planted its heart like a flag on the peaks of hills

పద్యం 17

నా చిక్కటి పొగడచెట్టు కొమ్మల్లోచేరి ఆ సాయంత్రం ఒకపక్షి గొంతులోనుంచి పాటలు. పితుకుతోంది

కిటికీలో సంధ్యా రెండు పక్షులూ కలిసి ఒక తైల వర్ణచిత్రం కనిపించింది అవి రెండు బిందువులై చివరకు కాషాయగగనం మిగిలింది కిటికీలో వ్రేలాడుతూ

చీకటి చిక్కబడేకొద్దీ ఒక వేళ వస్తుంది అన్నీ ఏకమై, మన ఉనికిలోఉన్న అడ్డుగీతలన్నీ లేచి నిల్చుని నిలువు గీతలవుతాయి నీ లోకంలో మరోలోకం మరోలోకంలో ఇంకో లోకం ఇలా కుక్షిలో కోట్లాది బ్రహ్మాండాలు పెరుగుతూ పోతాయి అంతరిక్ష సీమల్లో టాలెమీ గోళాల్లా

గదిలో, టేబిళ్ళమీది బొమ్మల్లో, జింకలెక్కి పరుగులెత్తుతున్న చైనామునులు జింకలు దిగివస్తారు. క్రిస్పానీ చిత్రాల్లో వెన్నిస్ భవనాల నితంబాలు. చుంబిస్తూపోయే కాలువ-కాలువమీద తేలుతూపోయే పడవ-పడవలో కదులుతున్న మనుషులు-వాళ్ళని పిలుద్దామని తటాల్న నా గొంతు లేవబోయింది. రిఖ్, కరేల్ వెల్ట్, రావల్ చౌడాల చేతుల్లో విక సించిన చిత్రరేఖలు చిత్రాల్లోంచి దూకివస్తాయి. గొంతులో లిల్లీలకాడలు దింపుకుని లాలిమలు వెల్లి

Poem 17

Evening entered the branches of my dence Mol–sari tree and was milking melodies from the throat of a bird—

In the window—the evening and two birds–combine to make an oil painting—slowly the birds become two dots—and finally—a crimson sky is left hanging alone—

As darkness thickens—a time comes in our beings—when all objects become one—and the horizontal lines in us—rise and stand up as vertical lines—

In your world another world rises—and in that world yet another world—

And like that in your belly—millions of galaxies after galaxies—keep multiplying within—like ptolemaic spheres in the celestial realms—

Those chinese saints—riding on stags among the dolls—on the tables in the room—oome down descending from their saddles—

The water rolls by kissing the hips of venecian buildings in the paintings of Crispani—a boat floating on the waters and the men moving in the boat—suddenly, my voice rises to call them–

The strokes of brush—that blossomed in the hands of Rieckh, Karal–Veldt, Raval, Chavda take life–and jump out from their gilded frames to reach me—

In the still limbs of the Moıano vase which pierces into its throat the stems of lilies and

విరిసే మొరానోవాజు నిశ్చలఅవయవాల్లో కోమల
కదలికలు అంకురిస్తాయి

ఒక చైత్రమాసపు చివరిపువ్వు రాలిపోతూ నన్ను
కోరిన చివరికోరిక "నాకోసం ఒక్కసారైనా ఏడు
స్తావుగదూ" అన్నది గుండెలో కసుక్కున గుచ్చు
కుంటుంది గాలి పరిమళాలు మోసుకొని పాడుతూ
వస్తుంది గాని ప్రేమ అనే పువ్వులో విషాదమే
మకరందం అని తోస్తుంది

ఈ పుస్తకాలూ ఈ చొక్కాలూ ఈ పాసితాగే
గ్లాసూ ఈ పార్కరుపెన్నూ అన్నీ ఆటవస్తువులు
విడిచిపెట్టి అవతలి లోకాల ఇసుక తీరాలకు వెళ్ళి
పోదామనిపిస్తుంది - నా కన్ను నిండి పొర్లిపోయే
ఘడియ వచ్చింది

క్రిస్పానీ, రీవ్, కతేల్‌వెల్ట్ అనే ముగ్గురూ యూరోపియన్ చిత్ర
కారులు-రావల్, చౌదా అనే ఇద్దరూ భారతీయ చిత్రకారులు
మొరానో-ఇటాలియన్ గ్లాసు పరిశ్రమ; ఒక సంస్థపేరు-
లలీక్‌లాగే చాలా పాతసంస్థ

thorny roses and scatters stars of luminous life around sprout tender movements of life—

Into my heart pierces—with merciless cruelty—the last desire of the last flower of the spring—made to me before it fell—"would you weep for me atleast once ?"—
The breeze comes—full of perfumes—turning a tune over its lips—but inside the feeling rises that in the womb of the passion flower of love—pathos alone is its honey—

All these books—these clothes—my drinking glass—my parker pen—all these toys I feel like abandoning—and walk away to the shores beyond—
I think the moment has come-when my cup is full to the point of overflowing—

వృాదం 18

నా గొంతు కేకవేసింది దాన్ని ఆకాశం మింగివేసిందో లేక అది ఒక పక్షియ్ ఎగిరిపోయిందో-నా ఊహ మాత్రం నావలా తిరుగుతోంది పూలదీవుల్లో ఆకాశ ఖండాల్లో నక్షత్ర గుచ్ఛాల్లో దాన్ని అన్వేషిస్తూ...
నాకు ఆ అన్వేషణే చాలు-

ఆకాశం ఒక శూన్యపు బీడుకాదు అది పక్షులనే రెక్కల గాయకుల గూడు, గాలి నిరంతరం మబ్బుల శిల్పాలు చెక్కే మాయానగరం-

ఈ కఠిన జీవన ఖైదికి ఆ ఇనప ఊచలకావల ఎగురుతున్న ఆ చిన్న ఆకాశపు చింకిపేలికే చాలు-ఆ చెట్ల గుంపుల్లోనుంచి నా వైపే తొంగిచూస్తున్న ఆ చేరెడు సాయంకాలమే చాలు-

ఆ జీడిమామిడి తోపుల్లో ముత్యాలకుప్పల్లాంటి ఇసుకదిబ్బల వెనుక నిక్కినిక్కి నీలి కళ్ళతో చూస్తున్న ఆ సముద్రపు ముక్కే చాలు-
గుండెలో ఎక్కడో ఒకమూల గుసగుసలాడుతున్న ఆ నలుసంత కోరికే చాలు-

Poem 18

The voice which my throat hurled, I donot know what happend to it. Whether the sky swallowed it, or it changed into a bird and flew away.
But my fancy keeps floating like a boat around the islands of flowers, the azure continents of the skies and, the archipelagos of stars in search of it. To me that search is enough.

The sky is not an arid desert of vacum, it is the nest of the winged singers called birds. It is the hypnotic city, where the wind constantly works on the architecture of clouds.

For this prisoner of pitiless life, that little rag of sky, fluttering beyond the iron bars, is enough.
That fistful of evening, which stares at me from beyond those clusters of trees—is enough
That little slice of blue ocean, whose eyes keep looking at me, standing on tiptee from behind the pearly sand—dunes; beyond the cashewnut gardens—is enough.
That particle of desire which keeps whispering in some remote corner of the heart is just enough.

దృశ్యం 19

అన్ని అందాలకూ లొంగే దేశద్రిమ్మరిని నన్ను
అన్ని అందాలూ వలవేసి పట్టుకోజూస్తాయి ఎప్పుడూ
ఏ తోటలోకి ఒంటరిగా పరుగెత్తను ఏ వసంతం
పట్టుకుంటుందో అన్న భయంతో- నేను పుస్తకాల్లో
గుడ్లు పెడతాను పుస్తకాల్లో గుడ్లు పొదుగుతాను
నేను అరుణోదయం ముందు కూసే కోడిని

ఏకాంతంకోసం ఎక్కడికీ పరుగెత్తను పోను
వస్తువుల్లోనే ఉంటూ వాటి సారాంశం అన్వేషిస్తూ
నా ఏకాంతం నేను సాధించుకుంటూ, చంద్రుడు నా
చేతిలో ఉన్నంతకాలం మాసాలెక్కడికి పోతాయి

మనిషి జీవనశిఖరాలు అందుకోవాలని పరుగిడు
తుంటే మృత్యువు మనిషిజుట్టు పట్టుకోవాలని పరు
గిడుతోంది ఈ సమస్య ఏదయితేఉందో అదే కన్నీటికి
జన్మస్థానం

బంగారపు గడియారంలో ఉన్నా కాలం నిన్ను
రైలువైపే తరుముతుంది మృత్యువు ఆకులై
రాలుతూ ఉంటుంది హేమంతవృక్షాల్లో-ఈ హేమం
తంలో రాలిన మొదటి ఆకు వచ్చేఆకుల వర్షాలకు
నాందిఅని తెలుసుకో

నా కాళ్ళకు ప్రయాణదాహం పట్టుంకుది ఎన్ని
ఊళ్ళు తిరిగినా తీరడంలేదు గాలినీ ధూళినీ

Poem 19

I a wandering gypsy vulnerable to all beauties— these beauties attempt to throw a net over me.

Afraid that some nameless season of flowers might trap me, never do stray into the garden alone.

I lay my eggs in volumes of books, I hatch my eggs in corners of pages. I am the cock that crows before sunrise.

I donot flee from loneliness anywhere. Remaining in the midst of objects and engaging my soul constantly in search of their essence, I achieve my solitude—

Where can the months escape? As long as I hold the moon in my hand.

While man runs to capture the peaks of life, death runs to seize him by his hair. This very problem which exists in creation, is the birthplace of the tear.

Even though you keep time in a gold watch; it will not stop from driving you towards the railway train.

Death lives in the dropping leaves of autumnal trees.

The first leaf that leaves the branch on its journey to earth is the prologue of autumn for the coming rains of leaves—

My feet are parched with thirst for travel.

మేఘాల్నీ ఆకుల్నీ అన్నిటినీ రైలుచేసుకుని అనంతంలోకి ప్రయాణంచేస్తుంటే మృత్యువు రైలాపి నన్ను పట్టుకుందామని ప్రయత్నిస్తోంది కానీ అవేవీ ఆగేవికావు నిరంతరం దృశ్యా దృశ్య అవస్థల దాగుడుమూతలగుండా ప్రవహిస్తూఉండేవే అవి

నా రైలుప్రయాణానికి ఆదిలేదు అంతమూ లేదు అంతకంటే గమ్యమూ లేదు ఈ వేటలో మృత్యువే మృత్యువుకు దొరుకుతుంది

నా పుస్తకం నీ చేతిలో ఉందంటే నేను నీ చేతిలో ఉన్నట్లేగదా-

Thirst is not quenched although I wander about huddles and huddles of villages and towns—
As I travel making a railway train out of all sorts of thinge, like winds, clouds, leaves, birds and so on.
Death tries to stop the train and arrest me; but none of them are those that will ever stop frem their motion.
They are perpetually in a state of flux, passing through endless chain of states of visibility and invisibility.
My travel has neither beginning nor an end much less a destination. In this wild chase death meets only death.
If my book is in my hands, is it not as good as being in my hands?

పద్యం 20

దూరాన గేటుదగ్గర ఆడుకుంటున్న పిల్లల్ని చూస్తున్నా నిర్లిప్తంగా–మనస్సు నాకు తెలీకుండానే లోలోపలే ఒక మహావృక్షంలా పెరిగిపోయింది ఏ ఏ దిగంతాల్లోకి వ్యాపించిందో ఎలాచెప్పను

నేను ఒకనాడు నా కొమ్మల్లోనుంచి రాలిపోతాను ఆ పిల్లలు నా కొమ్మల్ని ఆక్రమిస్తారు వాళ్ళ పూలు వాళ్ళు పూయించుకుంటారు వాళ్ళ పళ్ళు వాళ్ళు కాయించుకుంటారు వాళ్ళతేనె వాళ్ళు అనుభవించి వాళ్ళూ రాలిపోతారు చెట్టుమాత్రం జెండాలా ఎగురుతూనే ఉంటుంది ఒక ప్రవాహ ప్రతీకలా

పిల్లలూ పెద్దలూ వాళ్ళ కుటుంబాలూ వీధుల్లోకి వస్తుంటారు ఇళ్ళల్లోకి పోతుంటారు అంతా ఇంతే ఎండల్లోకి నీడల్లోకి వస్తూపోతూ ఉండడమే–నేలమీద పడ్డ మబ్బులనీడల్లా రోడ్డుకనే కలల్లా, అలా సంచరిస్తూనే ఉంటారు

అందరమూ ఏ చెట్టుకో పుట్టిన ఆకులం ఏ శాఖకో పూచిన పువ్వులం అందరమూ అన్నీ విడిచిపోతాము మరికొన్నిటికి తావిస్తాము కానీ జీవిస్తాము

Poem 20

I was looking on and on at children playing beside a distant gate, while my mind wandered away, spreading its branches far far into horizons of some other world—
How can I say into what gigantic size it grew...

One day I drop from the branch — those children will occupy that branch, they will blossom their own flowers, they will bear their own fruit and enjoy their own honey. They too will drop—
But the tree keeps on flying like a flag, as the symbol of the stream of life.

Men, women, children all the family keep coming into the streets and going back into their houses. It is all this much, going into the sun from the shade and going back into the shade from the sun; like shadows of clouds thrown on the earth, like the dreams of the roads—

All of us are leaves, born to some tree. All of us are flowers blossoming on one branch. All of us leave everything and depart, giving place to some others; however, living our own lifetime—
Who can stop this gigantic wheel hurtling acorss the void of the universal space. It emotionalizes man's centuries, it kicks up history like dust

విశ్వశూన్యంలో పరుగెత్తే ఈ బ్రహ్మాండమైన చక్రాన్ని ఎవడాపగలడు మనుష్యయుగాలకి కిర్రెక్కి స్తుంది చరిత్రని రస్తాలమీద ధూళిలా ఎగరగొడు తుంది ఏ జాహాలువు అడ్డుకోగలదు దాని దుర్వార పరాక్రమాన్ని !

ఒరే సిద్ధాంతీ నీ పంచాగం కట్టిపెట్టు ఒరే రాజకీయ ప్రభూ నీ లౌడ్ స్పీకర్ పీకేసుకో-పాతచెట్టు కూడా కొత్తపూలు పూస్తుంది

on the roads. What hand can overcome its unconquerable power?

O fate-reader, set aside all your calculations and calendars.
O political overlord throw off your loudspeakers, listen! even the old tree blossoms new flowers.

పద్యం 21

మధ్యాహ్నపు ఒడ్డున కూర్చుని నేనూ సీతాకోక చిలుకా ఒకేపువ్వు పరిమళం తాగుతున్నాము సూర్యుడు సిల్వర్ ఓక్ శాఖలదాకా పోయాడు మనుషుల అడుగుల్లేని దారులకోసం వెతికే మనస్సుకి మంచిచోటే దొరికింది, ఒక్కసారి గాలోకి నేను పరుగెత్తుకుపోయాను

ఎంత కొద్దిమందిమే మిగిలిపోయాము ఈ అస్తమించే శతాబ్దపు చివరికిరణాల్లా అరే ఎంత సాధించాం ఎంత ఏకాకిగా నిలిచిపోయాం మన కష్టసుఖాలే చెప్పదలచుకుంటే ఎంతకాగితం ఎంతసిరా వ్యర్థమవుతుంది! వచ్చేశతాబ్దం ఊరుకోదు మనల్ని చరిత్ర ముందు నుల్చోబెట్టి తనహక్కు తాను అమలు జరుపుకుంటుంది

ఓహో-జీవితం ఈ బ్రహ్మాండ చక్రానికి కట్టి ఈడ్చుకుని పోబడుతుంటే మనమెంత నిస్సహాయ జీవులమో బోధపడుతుంది

జీవన తరంగాలు వస్తూంపోతూ నా ఒంటరితనాన్ని ఎంత లోతుచేస్తున్నాయి! వసంత రుతువులు వచ్చి వచ్చి కోకిలలు పాడిపాడి నాజుట్టు తెల్లబరుస్తున్నాయి అమూర్తస్థితినుంచి వచ్చిన నన్ను మళ్ళీ అమూర్తస్థితికి చేరుస్తున్నాయి

నదిలోకి జారిపోతున్న ఆ సూర్యుడు గుండ్రంగా ఉన్నాడు సూర్యబింబం ముక్కలై నదిలో కొట్టుకు

Poem 21

Squatting on the shore of an afternoon, I and the butterfly were drinking perfume from the same flower—
Sun moved away as far as the silver oak For a mind which is always in search of paths free from human steps this is an untrampled nook. At once I ran away into myself.

Of us, how few are left remaining like the last rays of this setting century; How much we achieved and how lonely we were left behind ? If only we want to record our griefs how much of paper and how much of ink will be rendered waste ? The approaching century will not silently forgive you—It will bring you face to face with history and enforce its right in the judicature of time.

Oh, how obvious it becomes how helpless we are as life is bound to this gigantic wheel of universe and is dragged away. Life, coming and going in waves, how it deepens my loneliness. The recurring seasons and the recurring songs of cuckoos silver my hair and take me back to the state of formlessness from which I came

The sun sliding into the river, is like a circle. The orb of the sun breaks into pieces and is washed off in the flood. The shadows of the trees and the shadows of hills are trembling in the running waters;

పోతోంది చెట్లనీడలు కొండలనీడలు కూడా నీటిలో కంపిస్తున్నాయి నదీ ప్రవాహానికి లోకం కంపించే ముక్కలే, లోకం తానొక స్థిర మహత్తు ననుకో వచ్చుగాక

కానీ రోజూ ఆకాశం సూర్యుడనే ఎర్రటిగుడ్డు పెడుతూనే ఉంటుంది కోడిపుంజు సూర్యుడి దైనిక కార్యక్రమం రోజూ ప్రకటిస్తూనే ఉంటుంది—

సిల్వర్ ఓక్ — ఊటీలో ఒక పొడవాటి అందమైన చెట్టు; టీ తోటల్లో ఇంటి ఆవరణాల దారుల ప్రక్క పెంచుతారు.

To the river, world is just series of vanishing pieces in motion, trembling, although the worl d may think it is great permanence

However each day the sky lays a red egg called the sun and the cock announces every day the day to day engagements of the sun

పద్యం 22

పడమట ఒక సాయంకాలం ఒక తార ఒక వెలిసిన బంగారుకాంతుల వాన ఒక విరిసిన రోజాలాంటి మేజా దానిమీద ఒక విలాసరేఖల శలాకలాంటి స్కాచ్ సీసా అందులో ఒక బాధింపబడిన తరళద్రవ రాక్షసుడు వాడిముందు నేను

చిలకపచ్చ రోజెంథాల్ గ్లాసు లోకి గలగల దొర్లిన సిల్కుద్రవంలో సంధ్యను హిందోళను మిళితంచేసుకుని చప్పరించే దేశద్రిమ్మరి మరెవ్వడు! ఒకదేశపు కొయ్యకు కట్టుబడనివాడు ఒక్కతీగె పండుకు జిహ్వను అంకితం చెయ్యనివాడు ఒక నది నీటికి బానిసై పోనివాడు సముద్రాన్ని ద్రవీభవించిన భూమిగా భూమిని ఘనీభవించిన సముద్రంగా భావించేవాడూ పసఫిక్ జలరాశిని ప్రపంచ శిశువుల కన్నీటిబొట్టుగా చూచేవాడు భూదృశ్యాలు జలదృశ్యాలు మానవదృశ్యాలు భారీఎత్తున పోగుచేసుకునే రాక్షస దిదృక్ష గలవాడూ మరెవ్వడు! వేలుతగిలి రోజెంథాల్ చేసే సంగీతప్రకంపనాల మర్మాలెరిగిన వాడెవ్వడు! గోపురాలమీద శిఖరాలమీద నగరాలమీద రెక్కలమీద సంచరిస్తూఉండే ఆ గంధర్వుడెవడు! కృత్తికానక్షత్ర గుచ్ఛాన్ని ప్రమోలకులుకుతున్న ద్రవంలో ముంచుకుని మునిపంటితో కొరికి ఒక్కొక్క నక్షత్రం చప్పరిస్తూ ఆస్వాదించేఊహాలోక ప్రభువు——

Poem 22

In the west, an evening, a star, a pause of rain of golden rays, a table laid out like a blossomed rose.
On it, a scotch bottle, An assembly of aesthetic lines and curves of translucence, and in it imprisoned a liquid demon, mobile and ruthless—and I in front of him.

Who else could it be who sips diluting the evening and Hindol in the silken liquid that tumbles down into the parrot green Rosenthal glass?
One who is not chained to the post of any one country, who did not surrender his tongue to the fruit of any one tree,
One who did not enslave himself to the waters o a single river,
Who looks on the sea as the liquified earth and views the earth as the solidified sea—
Who feels the enormous pacific waters as the huge tear drop of the children of earth,
Who gathers in one sweep by his titanic vision the massive landscapes, seascapes and humanscapes · Who can it be?
Who can it be, who learnt to sense the mysteries of the melodious vibrations which the Rosenthal glass releases, touched by a finger nail;
Who is that winged angel who hovers about on wings, on towers, on cliffs, and on the cities–that lord of the world of fancy and phantasy,
Who has between his fingers the bunch of stars of Kritika, dipping them in the liquor dancing in

తుఫానులు నగరాలమీద రాసేకవిత్వం చదివితే తెలుస్తుంది తుఫానుకు కవికున్న శక్తి ఉందనీ కవికి తుఫానుకున్న శక్తి ఉన్నదనీ - ఒక సెలయేటిలో ఎవడో కవి పడి కరిగిపోయినట్లున్నాడు ఆ నీళ్ళు ఎప్పుడూ కవితలు పాడుతూనే ఉంటాయి;

నా ఇల్లు గవర్నమెంటు తన స్వాధీనంచేసుకున లాగేసుకుంది కానీ సూర్యచంద్రుల్ని ఇప్పుడు ఇంకా బాగా దర్శనం చేసుకుంటున్నాను జీవితం నన్ను రాతిని చేసింది కానీ నేను రాళ్ళ సామ్రాజ్యానికి చక్రవర్తి నయ్యాను అజరామర పుష్పాల్లో అవతరించాను, చేతిలో కమలాలు క్రిందపడేసి ఆ చేత్తో గుండె పుచ్చుకున్నాను నేను నా శరీరంలోనే పడుకుని నిద్రపోతాను

కాలం ఒక శిల్పాగ్నిలో కట్టింది నా దేవాలయం-కాని కలలో ఒక సద్రిగతిష్టు ఋషి దర్శనమిచ్చి దీవించాడు, తెల్లవారేసరికి నా పిచ్చివాగుడుకి కవిత్వమనే పేరు వచ్చింది—

రోజెంథాల్ జర్మన్ గ్లాసుపరిశ్రమ సంస్థ-లలిత మొరాగ్లాస్

front of him, bites each star with his starlike foreteeth and enjoys munching them—
Who can it be?

When storms write poems on the cities, then can we know that the storm has the power of the poet, and the poet has thepower of the storm
Some poet seems to have slipped into a mountain stream, and melted away in its hurrying waters,
Now those waters sing poems forever.

The government true to itself, snatched away my house, but now I enjoy the view of the rising sun and the setting moon more than before,
Cruel life made me into stone, but I became the sovereign
to the empire of stones,
Born to immortal flowers, I dropped lotuses from my hand and held the hearth with it;
I sleep in my own body.

Time built my temple in a heaving sigh but a sage of surrealism appeared in my dream and blessed me!

From the next morning my irregular ravings came to be called poems.

Note/గమనిక

ఈ క్రింది సవరణలు చేయండి/ Make the following corrections

పేజీలు/Pages	మూలం/Original	Translation
25/26	సూర్యుడు ఉదయిస్తుంటే (చివరి పేరా)	As the sun was rising (last para)
47/48	—	Fully soak (para 4)
61/62	—	If my book is in your hands is it not that I am in your hands (last para)